క్లుప్తంగా

వైఎస్సార్ బీమా అందజేత



తక్షణ సాయం అందిస్తున్న దృశ్యం

జి.సిగడాం: మధుపాం గ్రామానికి చెందిన బాసి సత్తెమ్మ ఇటీవల మృతి చెందడంతో ఆమె కుటుంబానికి వైఎస్సార్ బీమా పథకం ద్వారా తక్షణ సాయం కింద రూ.10వేలు శుక్రవారం అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్లి తవిటినాయుడు, వెల్ఫేర్ అసిస్టెంట్ ఉషారాణి, నాయకులు ముగ్గు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉపాధితో వలసల నివారణ



ఉపాధి పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ రాంబాబు

ఎచ్చెర్ల క్యాంపస్: వలసల నివారణకు ఉద్దేశించిన ఉపాధి పనులను జాబ్ కార్డు ఉన్న వేతనదారులు సద్వినియోగం చేసుకోవాలని బొంతలకోడూరు సర్పంచ్ పంచిరెడ్డి రాంబాబు కోరారు. గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభించారు. రూ.10 కోట్లతో పనులు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. గరిష్ట వేతనం వచ్చేలా సాంకేతిక సిబ్బంది కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మాడుగుల జగదీశ్వరరావు పాల్గొన్నారు.

ఫరీదుపేటలో పారిశుద్ధ్య పనులు



వ్యర్థాలను దగ్ధం చేస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేట గ్రామంలో శుక్రవారం ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న వ్యర్థాలను సేకరించి దగ్ధం చేశారు. సర్పంచ్ కొత్తకోట పూర్ణచంద్రరావు పర్యవేక్షించారు. ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు.

ఆస్పత్రికి వెళ్లి.. పింఛన్ అందించి..



ఆదినారాయణకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ సింధు

లావేరు: మండలంలోని గుమడాం గ్రామానికి చెందిన వృద్ధాప్య పింఛన్‌దారుడు యాలాల ఆదినారాయణ అనారోగ్య సమస్యతో రాగోలు జెమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న గ్రామ వలంటీర్ సింధు శుక్రవారం జెమ్స్‌కు వెళ్లి పింఛన్ డబ్బులు అందజేసింది. దీంతో వృద్ధుడు ఆనందం వ్యక్తం చేశాడు.

మాజీ సర్పంచ్ మృతికి సంతాపం



ఎర్ల అప్పలనర్సయ్య (ఫైల్)

గార: గొంటి పంచాయతీ మాజీ సర్పంచ్ ఎర్ల అప్పలనర్సయ్య శుక్రవారం మృతి చెందారు. లంకపేట గ్రామానికి చెందిన అప్పలనర్సయ్య కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈయన మృతి పట్ల సర్పంచ్ శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ శిమ్మ ధర్మరాజు, ఎంపీటీసీ కోట రామారావు, మాజీ ఎంపీటీసీ జోగి అప్పలనర్సయ్య తదితరులు సంతాపం తెలియజేశారు.

వ్యక్తిగత శుభ్రత పాటించాలి



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నేత అప్పలనాయుడు

రణస్థలం: ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, మన ఆరోగ్యమే ప్రపంచ ఆరోగ్యంగా భావించాలని నైస్ ఫౌండేషన్ ప్రోగ్రాం ఇన్‌చార్జి బి.వెంకటయ్య అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కొండములగాంలో నైస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ రెడ్డీస్ సహకారంతో ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతులు సబ్బుతో శుభ్రంగా చేసుకోవడం ద్వారా అనేక జబ్బులను మొదటి దశలోనే రాకుండా అరికట్టవచ్చని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గొర్లె అప్పలనాయుడు, రెడ్డి వాసుదేవరావు, ఫీల్డ్ కోఆర్డినేటర్ వసాధి సంతోషి, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్..

జనం మాట..!

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్
- ఇంటింటికీ వెళ్లి పథకాల అమలుపై ఆరా



రణస్థలం: పైడిభీమవరంలో లబ్ధిదారుని ఇంటికి స్టిక్కర్ అతికిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

రణస్థలం:

జగనన్నే మా భవిష్యత్ అనేది జనంలోనుంచి వచ్చిన మాటని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. రణస్థలం మండలం పైడిభీమవరంలో శుక్రవారం ఎచ్చెర్ల నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ శ్రేణు సమక్షంలో జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జగనన్న ప్రభుత్వంలో మేలు పొందిన లబ్ధిదారుల చెప్పిన అభిప్రాయాలను తెరపై ప్రదర్శించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 14 రోజుల పాటు వలంటీర్లు, గృహ సారథులు, గ్రామ సచివాలయ కన్వీనర్లు ప్రజల మధ్యే ఉండాలన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి 10 నిమిషాల పాటు వారితో మమేకమై జగనన్న చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరించాలన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఒక్క పథకం ద్వారా కూడా నేరుగా అకౌంట్‌లో డబ్బులు వేయని విషయం తెలియజెప్పాలన్నారు.



లావేరు: బొబ్బాదిపేటలో ఇంటికి స్టిక్కర్ అతికిస్తున్న సర్పంచ్, నాయకులు, కన్వీనర్లు

గత ప్రభుత్వంలో నాయకులు, జన్మభూమి కమిటీల పెత్తనం ఉంటే నేడు జగనన్న ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా పథకాలు వర్తింపజేస్తున్న అంశాన్ని గుర్తు చేయాలన్నారు. వారి సమ్మతితో జగనన్న చేసిన మేలుకు గుర్తుగా జగనన్న స్టిక్కర్లు ఇంటికి, సెల్ ఫోన్లకు అంటించేలా అవగాహన కల్పించాలన్నారు. నియోజకవర్గవ్యాప్తంగా 134 పంచాయతీల్లోనూ ప్రతి ఇంటికి వెళ్లి పథకాల వివరాలు తెలియజేయాలన్నారు. మద్దతు తెలిపిన వారితో 82960 82960 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చేలా ప్రయత్నం చేయాలన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో 60 శాతం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించామని చెప్పారు. అన్ని గ్రామాల్లోనూ జగనన్నకు తిరుగులేని ప్రజాదరణ ఉందన్నారు. ఎక్కడా ప్రభుత్వంపై వ్యతిరేకత లేదన్నారు. ఒకరిద్దరు యువకులు స్థానిక పరిశ్రమల్లో ఉద్యోగాల గురించి అడిగితే పచ్చమీడియా అడ్డగోలుగా విమర్శలు చేస్తోందని మండిపడ్డారు. మరోసారి సీఎం జగనన్న వస్తే టీడీపీ కనుమరుగైపోతుందని చంద్రబాబు అండ్ కో పార్టీ నేతలు కుటిల రాజకీయాలకు తెరలేపుతున్నారని దుయ్యబట్టారు. ప్రజల మద్దతు పుష్కలంగా ఉన్న సీఎం జగనే మళ్లీ సీఎం కావాలని, ఆ దిశగా పార్టీ శ్రేణులు పనిచేయాలన్నారు. నియోజకవర్గ పరిశీలకుడు నెక్కల నాయుడుబాబు మాట్లాడుతూ దేశ చరిత్రలోనే రూ.రెండు లక్షల కోట్లను సంక్షేమ పథకాల రూపంలో ప్రజల అకౌంట్లో వేయడం ఎక్కడా లేదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ మహిళా కార్పొరేషన్ చైర్మన్ బల్లాడ హేమామాలిని రెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, ఎచ్చెర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ లంకలపల్లి వెంకటరత్నం, మూడు జిల్లాల పంచాయతీరాజ్ జోనల్ ఇన్‌చార్జి నెరపల సత్యనారాయణ, జెడ్పీటీసీలు టొంపల సీతారాం, మీసాల సీతంనాయుడు, కాయల వెంకటరమణ, నాయకులు మీసాల వెంకటరమణ, రొక్కం బాలకృష్ణ, మహంతి పెదరామినాయుడు, దన్నాన రాజినాయుడు, జరుగుళ్ల శంకరరావు, బూరాడ వెంకటరమణ, బల్లాడ జనార్దన్ రెడ్డి, చిల్ల వెంకటరెడ్డి, మీసాల శ్రీనివాసరావు, మూగి శ్రీరాములు, డోల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌బాబుదే మళ్లీ అధికారం..



మాలాంటి వృద్ధులను జగన్‌బాబు ఆదుకున్నారు. పింఛన్లు, ఆసరా, ఇళ్ల స్థలాలు మంజూరు చేశారు. జగన్‌బాబు నా పెద్ద కుమారుడితో సమానం. మళ్లీ ఆయన పార్టీకే ఓటు వేసి గెలిపిస్తాం.
– పావమ్మ, పింఛన్ లబ్ధిదారు, విజయరాంపురం



లావేరు: గోవిందపురంలో పథకాలు వివరిస్తున్న సర్పంచ్, సచివాలయ కన్వీనర్లు, నాయకులు

రణస్థలం: మండల వ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో జగనన్న మా భవిష్యత్ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. పైడిభీమవరంలో ఎమ్మెల్యే కిరణ్‌కుమార్, జె.ఆర్.పురంలో వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు ఇంటింటికీ వెళ్లి పథకాల అమలుపై ఆరా తీశారు. ఇళ్లకు, సెల్‌ఫోన్లకు లబ్ధిదారుల అనుమతితో స్టిక్కర్లు అతికించారు. కార్యక్రమంలో వివిధ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



వృద్ధురాలికి కరపత్రం అందిస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు, నాయకులు

అవినీతి రహిత పాలన..

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ఇసుమంత అవినీతి లేకుండా ఇంటి వద్దకే పథకాలు అందిస్తున్న ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కుతుందని, ఈ విషయమై ఎవరిని అడిగినా చెబుతారని వైఎస్సార్‌సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. శ్రీకాకుళం కార్పొరేషన్ పరిధిలోని సీపన్నాయుడుపేటలో జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి పథకాల అమలుపై ఆరా తీశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన ఎలా సాగుతోందనే విషయమై 5 ప్రశ్నలు వేసి సమాధానాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిఒక్కరూ సానుకూలంగా స్పందించి ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం యువనేత మాట్లాడుతూ పథకాలు అందుతున్నాయా, ఇంకేమైనా చేయాల్సినవి ఉన్నాయా అని ధైర్యంగా వెళ్లి అడిగిన పార్టీలు గతంలో లేవని స్పష్టం చేశారు. హామీలు అమలు చేశాం కాబట్టే ప్రజల్లోకి ధైర్యంగా వెళ్లగలుగుతున్నామని చెప్పారు. గతంలో జన్మభూమి కమిటీలకు సలామ్ చేయాల్సి వచ్చేదని, ఇప్పుడు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా లేని ప్రజలకు పాలనను చేరువ చేశామన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, నియోజకవర్గంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు లాంటి పాలకులను వదులుకోవద్దని, వైఎస్సార్‌సీపీకి మళ్లీ పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షుడు ఎం.వి.స్వరూప్, నగర అధ్యక్షుడు సాధు వైకుంఠరావు, సీపాన రామారావు, ఎంపీపీలు గొండు రఘురామ్, అంబటి నిర్మలా శ్రీనివాసరావు, మార్పు పృథ్వీ, పైడి రాజారావు, అంధవరపు సంతోష్, ఉట్ల శ్రీను, కె.తేజ, తెలుగు రమేష్, బరాటం సంతోష్, వానపల్లి కృష్ణ, అప్పుయాదవ్ పాల్గొన్నారు.

మళ్లీ జగన్‌బాబే రావాలి..

యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు వృద్ధురాలైన సనపల పెంటమ్మతో మాట్లాడుతూ 'అమ్మా అన్నీ అందుతున్నాయా.. పెన్షన్ తీసుకోడానికి ఎవరికైనా రూపాయి లంచం ఇచ్చావా.. అని అడిగితే.. నాకు ప్రతి నెలా ఒకటో తేదీన తెల్లవారుజామునే ఇంటికి వచ్చి పెన్షన్ ఇస్తున్నారు.. పెద్దకొడుకులా జగన్‌బాబు ఆదుకున్నారని బదులిచ్చింది. జగన్‌బాబు ఫ్యాన్ గుర్తుకే ఓటు వేస్తానని ఆనందంగా చెప్పింది.

జి.సిగడాం: దవళపేట పంచాయతీ విజయరాంపురంలో సచివాలయం కన్వీనర్ పేడాడ శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో 60 గృహాలకు వెళ్లి పథకాల పనితీరును వివరించారు.

ఎచ్చెర్ల క్యాంపస్/ఎచ్చెర్ల: ఎచ్చెర్ల, భగీరథపురం, ఎస్‌ఎం పురం, బడివానిపేట తదితర గ్రామాల్లో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ మూగి శ్రీరాములు, బూత్ కమిటీ కన్వీనర్ నక్క కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీ బల్లాడ జనార్దనరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, నాయకులు జరుగుళ్ల శంకరరావు, నేటింటి నీలం తదితరులు పాల్గొన్నారు.

లావేరు: మండల వ్యాప్తంగా జగనన్నే మా భవిష్యత్తు..మానమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమం ప్రారంభమైంది. వైఎస్సార్‌సీపీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, సచివాలయాల కన్వీనర్‌లు, గృహసారథులు, వలంటీర్లు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి పథకాలు, కార్యక్రమాలను వివరించారు. జగనన్న స్టిక్కర్లును ఇళ్లకు అంటించారు.



రణస్థలం: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



లావేరు: లింగాలవలసలో పథకాలు వివరిస్తున్న ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు



జి.సిగడాం: విజయరాంపురంలో కరపత్రాలు అందిస్తున్న సచివాలయ కన్వీనర్ పేడాడ శ్రీరామమూర్తి



రణస్థలం: జె.ఆర్.పురంలో జగనన్నే మా భవిష్యత్ ప్రచారంలో వైస్ ఎంపీపీ భుజంగరావు, నాయకులు



ఎచ్చెర్ల/ క్యాంపస్: భగీరథపురంలో కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

శ్రీకాకుళం: వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంపత్‌కుమార్ అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం నగరంలోని జెమ్స్ అర్బన్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్‌లో రోగులకు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరక, మానసిక, సామాజిక, కుటుంబ పరిపుష్టినే సంపూర్ణ ఆరోగ్యం అంటారన్నారు. పోషకాహారం తీసుకోవడం, శారీరక, పరిసరాల పరిశుభ్రత, రక్తపోటు, మధుమేహం, ఊబకాయం రాకుండా చూసుకోవడం, చెడు అలవాట్లకు దూరంగా ఉండటం, తప్పకుండా వ్యాయామం, మానసిక ప్రశాంతత కోసం యోగ, ధ్యానం చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఎస్‌డబ్ల్యూఎస్ రమణమూర్తి, ఢిల్లీశ్వరరావు, ఆనంద్, విజయ, పద్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ సంపత్‌కుమార్

భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే

శ్రీకాకుళం కల్చరల్: గుడ్ ఫ్రైడే సందర్భంగా పట్టణంలోని చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చిన్నబజారులో ఉన్న తెలుగు బాప్టిస్టు చర్చిలో సంఘ కాపరి రెవ.జాకబ్ అధికారి క్రీస్తు సందేశం వినిపించారు. మహిళా కళాశాల రోడ్డులోని క్రైస్తవారాధన మందిరంలో గుడ్ షెప్పర్డ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో గోడి శామ్యూల్ శుభశుక్రవార ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా క్రీస్తు శిలువపై పలికిన ఏడు వాక్యాలను చదివి వినిపించారు. కార్యక్రమంలో జోసెఫ్ గోడి, నిస్సీ గోడి తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల రోడ్డులోని సహాయమాత ఆలయంలో బిషప్ నేతృత్వంలో ఆరాధన నిర్వహించారు. చర్చి ఫాదర్ భూషణ్ తదితరులు పాల్గొన్నారు. టౌన్‌హాలు రోడ్డులోని సెయింట్ థామస్ చర్చిలో ఫాదర్ జయపాల్ ఆధ్వర్యంలో ప్రార్థనలు జరిగాయి. దైవశక్తి ప్రార్థనా మందిరంలో ఫౌండర్ ప్రెసిడెంట్ పాస్టర్ కృపానందం, సహాయ పాస్టర్ జాన్ జీవన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్ చల్లా కరుణాకర్ ఆధ్వర్యంలో కల్వరి ప్రేయర్ టెంపుల్‌లో గుడ్‌ఫ్రైడే ప్రార్థనలు జరిగాయి. కార్యక్రమంలో ఎస్తేర్ రాణి, తిమోతి, సైమన్‌రాజు, సౌభాగ్యవతి, పౌలు, కాలేబు పాల్గొన్నారు. డగ్లస్ హైస్కూల్లోని కీస్టోన్ చర్చిలో పాస్టర్ జోయల్ ఆధ్వర్యంలో శుభ శుక్రవార ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో లిడియా జాన్, హనా జోసీ, అధికసంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.



దైవశక్తి మందిరంలో క్రీస్తు సందేశం వినిపిస్తూ..



కల్వరీ ప్రేయర్ టెంపుల్‌లో గీతాలాపన



క్రైస్తవ ఆరాధన కేంద్రంలో ప్రసంగిస్తున్న గోడి శామ్యూల్



తెలుగు బాప్టిస్టు చర్చిలో ప్రార్థనలు చేస్తున్న జాకబ్ అధికారి



కీస్టోన్ చర్చిలో ప్రార్థనలు

దేవీ వైభవం

ఎచ్చెర్ల: కుంచాలకుర్మయ్యపేట దేవీ ఆశ్రమంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవీ విగ్రహానికి పీఠాధిపతి బాలభాస్కరశర్మ అభిషేకాలు చేశారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించారు. మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి కుంకుమార్చనలు చేశారు.

జామియా మసీదులో ప్రార్థనలు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని జామియా మసీదులో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. మసీదు ఇమామ్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు నమాజ్ చేశారు. అంతకు ముందు ఇఫ్తార్ విందు జరిగింది.

నూకాలమ్మకు ప్రత్యేక పూజలు



కొయ్యాంలో నూకాలమ్మ ఊరేగింపు

ఎచ్చెర్ల క్యాంపస్: కొయ్యాంలో గ్రామదేవత ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నూకాలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని ఊరేగించారు. ఈ నెల 25 వరకు ఉత్సవాలు జరగనున్నాయని గ్రామపెద్దలు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో శ్రీచక్రార్చన పూజలు



శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని నానుబాలవీధిలో విజయదుర్గా అమ్మవారి ఆలయం వద్ద చండీయాగంలో భాగంగా శుక్రవారం శ్రీచక్రార్చనలు జరిగాయి. అర్చకులు ఆరవెల్లి సూర్యనారాయణశర్మ నేతృత్వంలో మహాలింగార్చనలు నిర్వహించారు.

'గడపగడప'తో గ్రామాభివృద్ధి పనులు సాకారం



కొండములగాంలో వృద్ధుల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలోనూ దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు మోక్షం కలుగుతోందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. రణస్థలం మండలం కొండములగాంలో శుక్రవారం గడపగడపకు–మన ప్రభుత్వం శుక్రవారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి నాలుగేళ్లలో కలిగిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలువలు నిర్మించాలని, సీసీ రోడ్లు వేయాలని, ఇళ్లు మంజూరు చేయాలని పలువురు విన్నవించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయంటే సీఎం జగనే కారణమని, పథకాలన్నీ కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని మళ్లీ గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, మండల నాయకులు రాయపురెడ్డి భుజంగరావు, మైలపల్లి కామరాజు, చిల్ల వెంకటరెడ్డి, బడి రాంబాబు, గొర్లె అప్పలనర్సునాయుడు, మహంతి చినరామినాయుడు, కొండములగాం సర్పంచ్ గొర్లె మంజులాదేవి, ఎంపీటీసీ రెడ్డి లక్ష్మి, గొర్లె అప్పలనాయుడు, రెడ్డి వాసుదేవరావు, కలిశెట్టి కన్నంనాయుడు, మజ్జి సూర్యనారాయణ పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

శ్రీకాకుళం క్రైమ్: నగరంలోని ఓ డిగ్రీ కళాశాలలో డిగ్రీ సెకెండియర్ చదువుతున్న యువతి అదృశ్యమైనట్లు శ్రీకాకుళం ఒకటో పట్టణ ఎస్‌ఐ బి.గణేష్ శుక్రవారం తెలిపారు. గుడివీధిలో నివాసముంటున్న సొంత మేనమామను సంవత్సరం కిందట వివాహమాడిన ఈమె కళాశాలకు వెళ్తానని చెప్పి ఈ నెల 6న తిరిగి ఇంటికి రాలేదు. ఈ మేరకు భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం



శ్రీకాకుళం కల్చరల్: కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు



ఎచ్చెర్ల క్యాంపస్: కుశాలపురంలో సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

శ్రీకాకుళం కల్చరల్: బలగ నాగావళి తీరంలోని బాలాత్రిపుర కాలభైరవ ఆలయంలో వారం రోజులుగా జరుగుతున్న సీతారాముల కల్యాణ వేడుకలు శుక్రవారంతో ముగిశాయి. గణేష్ గురూజీ ఆధ్వర్యంలో సీతారాముల విగ్రహాలకు ప్రత్యేక పూజలు, కల్యాణం జరిపించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కుశాలపురంలో సీతారాముల కల్యాణం

ఎచ్చెర్ల క్యాంపస్: కుశాలపురంలోని శ్రీరామ ఆలయంలో శ్రీ రామ నవమి వేడుకల్లో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శాస్త్రోక్తంగా సీతారాముల కల్యాణం జరిపించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.